United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# భారతీయ విజ్ఞానం - అష్టాదశ పురాణాలు

**పసలపూడి వెంకటరత్నం**
తెలుగు అధ్యాపకుడు, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల
స్వయం ప్రతిపత్తి, విశాఖపట్నం.

ఈ రోజు నేను మీ ముందుకు తీసు కొచ్చిన అంశం
"భారతీయ విజ్ఞానం - అష్టాదశ పురాణాలు".

ఈ విషయం కేవలం ఒక ఆధ్యాత్మిక అంశం మాత్రమేకాదు, మన భారతీయ సంస్కృతి, జ్ఞానం మరియు జీవన విధానాన్ని ప్రతిబింబించే గొప్ప అధ్యాయం. భారతదేశం అనేది ప్రపంచంలో అత్యంత ప్రాచీన నాగరికతలలో ఒకటి. వేల సంవత్సరాలక్రితమే మన పూర్వికులు విజ్ఞానం, తత్వశాస్త్రం, గణితం, వైద్యం, ఖగోళశాస్త్రం మరియు ఆధ్యాతికత వంటి అనేక రంగాలలో అపారమైన జ్ఞానాన్ని సంపాదించా రు. ఈ జ్ఞానం కేవలం పుస్తకాలలో మాత్రమే కాకుండా, ప్రజల జీవన విధానంలో భాగమై ఉండేది. మన పూర్వీకులు ఒక గొప్ప విషయాన్ని అర్థం చేసుకున్నారు. లోకములో అందరును శాసనములకు లోబడుదురా పదేపదే ఆజ్ఞాపించినచో కొందరు మొండి కెత్తుదురు. వారి మీద ఆజ్ఞలకంటెను మంచి ఉపదేశములే చక్కగా పని చేయును ఈ పురాణములు ఆపని చేయుటకే వెలసినవి. అందుకే వీనిని "మిత్రసమ్మితములు" అందురు. అనగా మిత్రుని వలె హితము చెప్పినవి కాబట్టి జ్ఞానం అందరికి చేరాలంటే అది సులభంగా అర్థమయ్యే రూపంలో ఉండాలి. అందుకే వారు క్లిష్టమైన శాస్త్రీయ మరియు తాత్విక విషయాలను కథల రూపంలో చెప్పడం ప్రారంభించారు. ఆకథల సమాహారమే" పురాణాలు".

ఒక్క మాటలో చెప్పవలెనన్న చో ఈ పురాణములు మన సంస్కృతిని ప్రతిబింబింప జేయు "విజ్ఞాన సర్వస్వములు"

నహి విజ్ఞాన సర్వస్వం పురాణా ద్వేచసమ్మితాత్"

పురాణాలు మనకు దేవతల కథలను మాత్రమే చెప్పవు. అని మనిషి ఎలా జీవించాలి. సమాజం ఎలా ఉండాలి ధర్మమంటే ఏమిటి, ప్రకృతిని ఎలా గౌరవించాలి అనే విషయాలను కూడా బోధిస్తాయి. అంటే పురాణాలు మన జీవితానికి మార్గదర్శకాలు. ఈ ఆధునాక యుగంలో మనం సాంకేతికంగా ఎంతో

ముందుకు వెళ్లినా, మన మూలాలను తెలుసుకోవడం చాలా అవసరం. ఎందుకంటే ఒక చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగినా, దాని బలం వేర్లలోనే ఉంటుంది ఆదే విధంగా మన అభివృద్ధికి ఆధారం మన సంస్కృతి మరియు సంప్రదాయం. భారతీయ విజ్ఞానం అనేది కేవలం గతానికి చెందినది కాదు అది నేటి సమాజానికి కూడా మార్గదర్శకం. మన పూర్వీకులు ప్రకృతి, సమాజం మరియు మనిషి మధ్య సమతుల్యతను ఎలా కాపాడాలో పురాణాల ద్వారా తెలియజేశారు.

అష్టాదశ పురాణాలు ఈ భారతీయ జ్ఞాన సంపదలో ఒక ముఖ్యమైన భాగం. వీటిలో భక్తి, విజ్ఞానం, నీతి, చరిత్ర మరియు ఆధ్యాత్మిక ఈ సమన్వయంగా కనిపిస్తాయి. అందువల్ల పురాణాలను అధ్యయనం. చేయడం అంటే మన సంస్కృతిని అర్థం చేసుకోవడం మాత్ర మేకాదు మన జీవిత విలువలను తెలుసుకోవడం కూడా.

భారతీయ విజ్ఞానం.. అంటే ఏమిటి, తరువాత పురాణాల ఉద్భవం, అష్టాదశ పురాణాల వివరాలు వాటిలోని విజ్ఞానం మరియు వాటి ఆధునిక ప్రాముఖ్యత ఇప్పుడు ముందుగా "భారతీయ విజ్ఞానం అంటే ఏమిటి "అనే అంశాన్ని గురించి వివరంగా తెలుసుకుందాం.

"భారతీయ విజ్ఞానం' అనే పదం కేవలం శాస్త్రీయ విజ్ఞానాన్ని మాత్రమే సూచించదు. ఇది భారతదేశంలో వేల సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన సంపూర్ణ జీవన జ్ఞాన వ్యవస్థను సూచిస్తుంది. మనిషి జీవితం,ప్రకృతి, సమాజం మరియు ఆధ్యాత్మికత మధ్య ఉన్న సంబంధాన్ని అర్థంచేసుకునే జ్ఞానాన్ని భారతీయ విజ్ఞానం అంటారు.

ప్రాచీన భారతదేశంలో విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వం మరియు సత్ప్రవర్తన కోసం కూడా ఉండేది. గురుకుల వ్యవస్థలో విద్యార్థులకు గణితం, వైద్యం, ఖగోళశాస్త్రం, యోగా, ధ్యానం, నైతిక విలువలు వంటి అనేక విషయాలు బోధించే వారు. భారతీయ విజ్ఞానం ప్రధానంగా నాలుగు ముఖ్య ఆధారాలపై ఉన్నది . అని వేదాలు (ప్రాచీనజ్ఞానానికి మూలం), ఉపనిషత్తులు [తాత్విక మరియు ఆధ్యాత్మిక భావనలు], ఇతిహాసాలు (రామాయణం, మహాభారతం వంటి చారిత్రక గ్రంథాలు] పురాణాలు జ్ఞానాన్ని కథల రూపంలో ప్రజలకు చేరవేసిన గ్రంథాలు] వేదాలలో ఉన్న జ్ఞానం . చాలా గంభీరంగా ఉండేది. అందువల్ల సాధారణ ప్రజలకు అవి అర్థంకావడం కష్టం. ఈ సమస్యను పరిష్కరించడానికి మహర్షులు కథలు, ఉదాహరణలు మరియు

United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

సంభాషణల రూపంలో విజ్ఞానాన్ని చెప్పడం ప్రారంభించారు. అలా పురాణాలు రూపుదిద్దుకున్నాయి,

భారతీయ విజ్ఞానం యొక్క ముఖ్యలక్షణం ఏమిటంటే-ఇది ప్రకృతితో సమన్వయంగా జీవించడం నేర్పిస్తుంది. మన పూర్వీకు లు భూమిని తల్లిగా, నదులను దేవతలుగా, చెట్లను పవిత్రంగా భావించారు. ఇది కేవలం భక్తి కాదు. ప్రకృతి పరిరక్షణకు సంబం ధించిన గొప్ప సందేశం.

అలాగే భారతీయ విజ్ఞానంలో మనిషి శరీరం మరియు మనస్సు మధ్య సమతుల్యతను కూడా ప్రాధాన్యతగా చూసింది. యోగ, ధ్యానం, ఆయుర్వేదం వంటి విధానాలు ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అందించాయి. ఇవి నేటి ఆధునిక ప్రపంచంలో కూడా శాస్త్రీయంగా గుర్తింపు పొందుతున్నాయి.

భారతీయ విజ్ఞానం ఎప్పుడూ "వసుదైక కుటుంబం" అనే భావనను ప్రోత్సహిస్తుంది. ఇది సమానత్వం, శాంతి మరియు సహజీవనాన్ని సూచిస్తుంది. ఇది నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది మన సంస్కృతి, నైతిక విలువలు మరియు ఆధ్యాత్మిక దృక్పథాన్ని అర్థం చేసుకోవడానికి ఇది ఎంతో ముఖ్యమైనది.

పురాణాలు అంటే కేవలం దేవతల కథల సమాహారం మాత్రమే కాదు. అది మనిషి జీవితం, ధర్మం, సమాజం, ప్రకృతి మరియు విశ్వసృష్టి గురించి విశాలమైన జ్ఞానాన్ని అందించే గ్రంథాలు. "పురాణం" అనే పదం సంస్కృతంలోని "పురా ఆపి నవం" అనే పదబంధం నుండి వచ్చింది. దీని అర్థం - పాత విషయాలను కొత్త తరాలకు ఉపయోగపడే విధంగా చెప్పేది అని " పురా- ఆసక్తి" = పూర్వ విషయములను స్పృశించునది అనియు, "పురాపినవమ్ " = ప్రాచీన విషయములు చెప్పుచున్నను ఎప్పటికప్పుడు క్రొత్తగా కనబడునది అనియు "పురావిషయాన్ నయతీ తి పురాణమ్"- పూర్వ సంప్రదాయములైన ధర్మాది విషయములను మనకందించునది అనియు పురాణమునకు నిర్వచనము.

పురాణాలను వ్యవస్థీకరించి ప్రపంచానికి అందించిన మహర్షి వేదవ్యాసుడు. ఆయన వేదాలను విభజించి, మహా భారతాన్ని రచించి, పురాణాలనుసమగ్రంగా రూపొందించిన మహానుభావుడిగా భారతీయ సంప్రదాయం భావిస్తుంది .
అందుకే ఆయనను "జ్ఞానదాతగా గౌరవిస్తారు.

ఇప్పుడు పురాణాలలో ముఖ్యమైన భాగమైన అష్టాదశపురాణాలు. అష్టాదశ పురాణాలు అంటే పద్దెనిమిది పురాణాలు ప్రతి పురాణం ఒక ప్రత్యేకమైన దేవతను లేదా ఒక ముఖ్యమైన తాత్విక భావనను ప్రధానంగా తీసుకుని రచించబడింది. ఈ పురాణాలు మన సంస్కృతి ఆధ్యాత్మికత, చరిత్ర, జీవన విలువలను విస్తృతంగా వివరించాయి అష్టాదశపురాణాలు :

1. బ్రహ్మ పురాణం - సృష్టి మరియు బ్రహ్మదేవుని మహిమగురించి వివరిస్తుంది.
2. పద్మ పురాణం - భక్తి ధర్మం మరియు పవిత్రక్షేత్రాల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.
3. విష్ణుపురాణం - విష్ణుమూర్తి అవతారాలు మరియు విశ్వ నిర్వహణ గురించి వివరిస్తుంది.
4. శివపురాణం - పరమశివుని తత్త్వం మరియు దైవ సంప్రదా యాన్ని తెలియజేస్తుంది.
5. భాగవత పురాణం - శ్రీకృష్ణుని జీవితము మరియు భక్తి మార్గాన్ని వివరిస్తుంది.
6. నారదపురాణం - భక్తి, సంగీతము మరియు ధర్మ బోధనలు చెప్పబడింది.
7. మార్కండేయ పురాణం - దేవీమహాత్మ్యం మరియుశక్తి తత్త్వాన్ని వివరిస్తుంది.

8. అగ్ని పురాణం - యజ్ఞాలు, శాస్త్రాలు మరియు వివిధ విద్యలను వివరించింది
9. భవిష్యపురాణం - భవిష్యత్తు సంఘటనల గురించి సూచనలు చేస్తుంది.
10. బ్రహ్మవైవర్త పురాణం- శ్రీకృష్ణుడు మరియు ప్రకృతి తత్వాన్ని తెలియజేస్తుంది.
11. లింగపురాణం- శివలింగ మహిమ మరియు సృష్టి తత్త్వాన్ని వివరిస్తుంది.
12. వరాహ పురాణం- విష్ణువు వరాహ అవతారం మరియు భూమి రక్షణ కథను చెబుతుంది.
13. స్కాంద పురాణం - అత్యంత పెద్ద పురాణం, దీనిలో పుణ్యక్షేత్రా లమహిమను వివరిస్తుంది.
14. వామన పురాణం- వామన అవతారం మరియు ధర్మ విజయం గురించి చెబుతుంది.
15.కూర్మ పురాణం - కూర్మ అవతారం మరియు ధార్మిక ఆచారా లను వివరిస్తుంది

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

16. మత్స్యపురాణం - మత్స్య అవతారం మరియు ప్రళయ కథను తెలియజేస్తుంది.
17. గరుడపురాణం - జీవితం, మరణం మరియు ఆత్మ తత్త్వం గురించి వివరిస్తుంది.
18. బ్రహ్మాండ పురాణం - విశ్వ నిర్మాణం మరియుకాలచక్రాన్ని గురించి తెలియజేస్తుంది

పురాణాలను తెలుసుకోవడం వలన భారతీయ విజ్ఞాన సంపదను సమృద్ధిగా అవగాహన చేసుకోవడం జరుగుతుంది.

సాధారణంగా చాలామంది పురాణాలను కేవలం భక్తి కథలుగా భావిస్తారు కానీ లోతుగా పరిశీలిస్తే పురాణాలలో అనేక శాస్త్రీయ ఆలోచనలు మరియు విజ్ఞాన అంశాలు దాగి ఉన్నాయని మనకు తెలుస్తుంది. ఖగోళ విజ్ఞానం - పురాణాలలో విశ్వ నిర్మాణం, గ్రహాలు, నక్షత్రాలు మరియు కాలచక్రం గురించి వివరాలు ఉన్నాయి. విశ్వం నిరంతరం చలనంలో ఉంటుందని చెప్పడం ఆధునిక ఖగోళ శాస్త్ర ఆలోచనలకు దగ్గరగా ఉంది. భూగోళ విజ్ఞానం - పురాణాలలో భూమి నిర్మాణం, సముద్రాలు పర్వతాలు, నదులు మరియు ప్రాంతాల గురించి వివరించడం వలన ఇది ప్రజలకు ప్రకృతి పరిజ్ఞానం కలిగించడంలో సహాయపడింది. అలాగే కాలగణన మరియు సమయభావన ఇది ఏ పురాణాలలో కాలాన్ని చాలా విస్తృతంగా వివరించారు. ఈ విశ్వం కోట్ల సంవత్సరాల కాల చక్రంలో నడుస్తుందని చెప్పడం మన పూర్వీకుల విశాలమైన ఆలోచనను తెలియజేస్తుంది. ప్రకృతి పరిరక్షణ భావన - పురాణాలలో ప్రకృతిని దేవతల రూపంలో చిత్రించి ప్రకృతి సంరక్షణకు ప్రోత్సాహం ఇచ్చారు. ఇది నేటి పర్యావరణ పరిరక్షణ భావనకు సమానంగా ఉంది. ఆరోగ్యం మరియు జీవన విధానం గురించి పురాణాలలో ఆరోగ్యకరమైన జీవన విధానానికి సంబంధించిన సూచనలు ఇస్తూ శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైనవి తెలియజేశారు. మన పూర్వీకులు గొప్ప పద్ధతిని ఉపయో గించారు. క్లిష్టమైన విజ్ఞానాన్ని నేరుగా బోధించకుండా కథల రూపంలో ప్రజలకు శాస్త్రం మరియు కథల కలయికను చిన్నవారు నుండి పెద్దవారి వరకు అందరూ ఆజ్ఞానాన్ని సులభంగా గ్రహించగలిగారు. అందుకే పురాణాలు కేవలం ఆధ్యాత్మిక గ్రంధాలు మాత్రమేకాదు అవి విజ్ఞానం, తత్వం మరియు జీవశాస్త్రం కలయికగా నిలిచాయి. అంతేకాకుండా సామజిక మరియు నైతిక విలువలు, ధర్మం గురించి వివరంగా

తెలియజే శారు. ధర్మం అంటే కేవలం మతాచారంకాదు. సత్యం, న్యాయం కర్తవ్యబద్ధత మరియు మంచితనం. కుటుంబవిలువలు, సత్సం మరియు నీతి, సమానత్వం, సహజీవనం, వ్యక్తిత్వ వికాసం సామాజిక ప్రభావం ప్రతిలక్షణం, ప్రతిఆలోచన వ్యక్తికి అలవడేటట్లు తెలియ జేస్తాయి .

ఆధునిక కాలంలో పురాణాలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి - నేటి ప్రపంచం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి . చెందింది. మన జీవితాలు వేగంగా మారుతున్నాయి.

కానీ ఈ అభివృద్ధి మధ్య మనిషి మానసిక ఒత్తిడి, విలువల లోపం మరియు ప్రకృతి నుండి దూరం కావడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాడు. వీటికి పరిష్కారాలు మనకు పురాణాలలో దొరుకుతాయి.

భారతీయ విజ్ఞానం మన గతపు వారసత్వం మాత్రమేకాదు అది మన భవిష్యత్తుకు మార్గదర్శకం. మన సంస్కృతిని తెలుసుకోవడ సంరక్షించడం ముందుతరాలకు అందించడం మనకర్తవ్యం మనందరి బాధ్యత.

**ఆధార గ్రంధాలు:**

అష్టాదశ పురాణములు - బ్రహ్మశ్రీ కొంపెల్ల వేంకట రామశాస్త్రి
శ్రీమద్ భాగవత ప్రకాశము - కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య